ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

ప్రభాతవార్త విరారాబాద్ జిల్లా ప్రతినిధి : శనివారం రాష్ట్ర డిజిపి పి.డి,యాక్ట్,ఇతర విషయాలపైన నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో ఎవరైనా పిడి యాక్ట్‌కు అర్హులు అయితే వారిపైన ముందస్తూగా సమాచారం సేకరించి రికార్డును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్ ,తాండూర్,పరిగి,వికారాబాద్ డిఎస్పీ,ఇన్స్ పెక్టర్‌లు, ఎస్ఐలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

కీసరగుట్టలో ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న రీజినల్ మేనేజర్ వెంకన్న

కీసర,ఫిబ్రవరి4,ప్రభాతవార్తః ఈ నెల 16 నుండి జరిగే కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ వెంకన్న అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కుషాయిగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో ఆలయ పాల్గొని కీసరగుట్టలో గల ప్రయాణ ప్రాంగణంను ఆయన పరిశీలించి అక్కడ చేయవలసిన ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతి పెద్ద శివాలయంగా కీసరగుట్ట ప్రసిద్ధి గాంచిందన్నారు.జంట నగరాల నుండి అధిక భక్తులు వస్తుంటారని,వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రూట్లలో బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ నెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు 24 గంటలు బస్సులను నడుపుతామన్నారు.బ్రహ్మోత్సవాలల్లో భాగంగా 200 వందల బస్సులను నడుపుతామన్నారు.ప్రయాణ ప్రాంగణంలో వారికి మరుగుదొడ్లు,మంచినీటి కొరత లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి ఆర్ఎం అపర్ణ,కుషాయిగూడ డిఎం చంద్రకాంత్,చెంగిచర్ల డిఎం యేసు,హకీంపేట్ డిఎం బాహుబూటి,కంటోన్‌మెంట్ డిఎం రాంమోహన్, అసిస్టెంట్ మేనేజర్లు శ్రీపతి,క్రిష్ణ,రాజశేఖర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ తప్పదు

- భూనిర్వాసితులకు అన్యాయం జరగదు?
- ఇంటి స్థల పట్టాల పంపిణీలో మంత్రి సబితాఇంద్రారెడ్డి



భూనిర్వాసిత రైతులకు ఇంటి స్తలం పట్టా సర్టిఫికెట్‌లను అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూములు త్యాగం చేసిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరుగదని ఇది రైతు బాందవుడిగా సిఎం కేసిఆర్ ఆదేశమని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూములను ఇచ్చిన బేగరికంచ, మీర్ఖాన్‌పేట, పంజగూడ, అన్నోజిగూడ గ్రామాల భూనిర్వాసిత రైతులకు శనివారం ఇంటి స్తలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లేఅవుట్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే భూములను సేకరించక తప్పదన్నారు. అయితే భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వ ఆశయమన్నారు. ఎక్కడా లేని విధంగా ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం నగదుతో పాటు ప్రతి ఎకరాకు 121 గజాల ఇంటి పట్టాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్క గుంట భూమి కోల్పోయిన రైతుకు సమితం 60 గజాల భూమిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మనసున్న మహరాజు కేసిఆర్ పిల్లలకు ఇస్తున్న కానుకగా నిలపాలన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహేశ్వరం, ఇబ్రాహింపట్నం నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మాసిటిలో భూములు కోల్పోయిన రైతులకు ఇక్కడ 600 వందల ఎకరాలలో హుడా లేఅవుట్ ను ఏర్పాటు చేసి అందులో అన్ని సౌకర్యాలు రోడ్లు, విద్యుత్, డ్రైనేజి, విద్యాలయాలు, వైద్యశాలలు, తాగునీరు, యూనివర్సిటీ, క్రీడామైదానాలు, బడులు, గుడులు, వంటి అనేక సదుపాయాల సమకూర్చి అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో రాబోయే పరిశ్రమలలో భూములు కోల్పోయిన కుటుంబాలలో చదువుకున్న యువతకు ఉపాది అవకాశాలు కల్పించడం జరుగుతుందని అయితే ఆయా కంపెనీలలో కావలసిన నైపుణ్య శిక్షన అందించడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవ్వరికైనా నష్ట జరిగినట్లు న్యాయంగా గుర్తిస్తే వారికి అధికారులు పరిశీలన చేసి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఇవ్వరని బాదపడవద్దని తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు పోవాలని తెలిపారు. ఈ సందర్భంగా 316 మందికి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ అధ్యక్షురాలు డా అనితారెడ్డి మాట్లాడు తు ఈ ప్రాంతంలోని ప్రజలు మరోపట్నాన్ని చూడబోతున్నారని ఇప్పటికే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఇక్కడ చూస్తే అనందంగా ఉంటుందని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తుందని వారి సేవలు మరువవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మంద జ్యోతి, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, సర్పంచ్‌లు కాకి ఇందిర, గొరిగె కళమ్మ, సరలమ్మ, జ్యోతి లతో పాటు ఎంపిటిసి కాకి రాములు అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటసిలు డైరెక్టర్‌లు, నాయకులు, రైతులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అధిక నల్లా బిల్లులను తగ్గించాలి

-గుండ్లపోచంపల్లిలో బిజెపి నాయకుల ధర్నా

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

మేడ్చల్, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖల మద్య సమన్వయం ప్రజల పాలిట శాపంగా మారిందని బిజెపి రాష్ట్ర నాయకుడు కొంపల్లి మోహన్‌రెడ్డి అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ఇబ్బడి ముబ్బడిగా వసూలు చేస్తున్న నీటి పన్నుల విదానానికి నిరసనగా శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించి పాత స్లాబుల విదానంగా బిల్లులు వసూలు చేయాలని అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిబందనల ప్రకారం ఉండాల్సిన పన్నులను ఇష్టానుసారంగ వసూలు చేయడంతో ప్రజలకు అధిక బారం పడుతున్నదని అన్నారు. నీటి బిల్లులను పాత స్లాబుల ప్రకారం వసూలు చేసి నూతన స్లాబుల ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు హంస కృష్ణాగౌడ్, సరస్వతి మోహన్‌రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కిషన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన టిప్పర్

-ఒకరు మృతి..ముగ్గురు పరిస్థితి విషమం

-పలువురికి తీవ్ర గాయాలు

తలకొండపల్లి ఫిబ్రవరి4, ప్రభాతవార్త : బ్రతుకుతెరువు కోసం కూలి పనులు చేయడానికి ఇతర గ్రామాలకు కూలీలతో వెళ్తున్న ఆటోను ఓవర్ స్పీడ్‌తో వస్తున్న టిప్పర్ ఢీకొని పలువురు తీవ్ర గాయాల గురైన సంఘటన శనివారం తలకొండపల్లి మండలంలో జరిగింది. అందుకు సంబంధించిన వివరాల ప్రకారం ..రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వలస కూలీలు కూలి పనుల నిమిత్తం తలకొండపల్లి మండలంలోని అంతారం గ్రామానికి మామిడి తోటలో పనుల నిమిత్తం వెళ్తున్నారు.ఇదే సమయంలో తలకొండపల్లి టు ఆమనగలు రోడ్డు వేస్తున్న అనూష ప్రాజెక్టు లిమిటెడ్ సంస్థకు చెందిన ట్రిప్పర్ చంద్రధన గ్రామంలో శనివారం ఉదయం ఎదురుగా వస్తున్న ఆటోను ఓవర్ స్పీడ్‌తో ఢీకొట్టింది.దీంతో బతుకుదెరువు కోసం కూలి పనులు చేయడానికి ఆటోలో బయలుదేరుతున్న వలస కూలీలు భైరపాగ అల్లాజమ్మ తీవ్ర గాయాలు గురై అక్కడికక్కడే మృతి చెందింది.మరికొంతమంది వనమ్మ,జయమ్మలకు తీవ్ర గాయాలు గురికావడంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.వీధితో పాటు ఆటలో ప్రయాణిస్తున్న నరసమ్మ పార్వతమ్మ జయమ్మ శ్యామలమ్మలకు గాయాలు కావడంతో కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కూలి పనుల నిమిత్తం వెళ్తున్న ఆటోను ఓవర్ స్పిడ్‌తో టిప్పర్ డ్రైవర్ ఢీకొట్టడంతో ఆగ్రహించిన స్థానికులు చంద్రధన ,వెల్జాల్ రోడ్డుపై ఖైరాయించారు.మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్‌తో రోడ్డుపై ఆరు గంటలుగా ఖైరాయించి ధర్నాకు దిగారు.వృత్తుల కుటుంబాలకు ఆదుకోవాలని టిప్పర్ యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌తో పలువురు గ్రామాల ప్రజలు రోడ్డుపై ధర్నాకు దిగారు.

ఆటో అదుపుతప్పి బోల్తా...ప్రయాణికులకు స్వల్పగాయాలు

బోల్తాపడిన ఆటో

బొంరాస్‌పేట్,కొడంగల్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం నుండి కొడంగల్‌కు వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన సంఘటన చోటుచేసుకుంది.కొడంగల్ ఎస్ఐ రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 2.15గంటల సమయంలో రేగడిమైలారం గ్రామం నుండి కొడంగల్‌కు వెళ్ళుతుండగా మార్గమధ్యలో నీల ఆశోక్‌కు చెందిన ఆటో అదుపుతప్పి బోల్తాపడటం జరిగిందన్నారు.ప్రమాదసమయంలో 5మంది ప్రయాణికులు ఉన్నారని,వారికి స్వల్పంగా గాయలు కావడంతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని,అందులో మదనమ్మ, సక్రిబాయికి సిరియస్‌గా ఉన్నందున వారిని తాండూర్ ఆసుపత్రి తరలించడం జరిగిందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

కీసర,ఫిబ్రవరి4,ప్రభాతవార్తః రోడ్డు ప్రమాదంలో విద్యార్ది మృతి చెందిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది.సిఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ లింగేశ్వర కాలనీలో నివాసం ఉండే బొంతు శ్రీను దంపతులకు బొతు నాగ కిషోర్ (14) కీసర జెడ్‌పిహెచ్ హై స్కూల్‌లో పదవతరగతి చదువుతున్నాడు. కాగా అన ప్రక్క ఇంటి వారి నుండి పల్సర్ బైక్ నంబర్ (ఏపి 28 బికే 8011) తీసుకుని తన స్నేహితుడు భరణితో కలిసి బయటకు వెళ్లి పెట్రోల్ బంక్‌కి వెళ్లి పెట్రోల్ పోసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా కుందన్‌పల్లి చౌరస్తా వద్ద నెంబర్ టిఎస్ 07 యుఆర్ 4419 లారీ డ్రైవర్ చాలా స్పీడ్‌గా,నిర్లక్ష్యంగా నడుపుతూ నాగ కిషోర్ బైక్‌ను వెనుక నుండి ఢీ కొట్టాడు.లారీ ఢీ కొట్టడంతో నాగ కిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు.అతని స్నేహితుడు భరణికి తీవ్ర గాయాలయ్యాయి.మృత దేహాన్ని నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు ధైర్యంగా అన్ని రంగాలలో ఎదగాలి

-రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎంజి ప్రియదర్శిని

పరిగి ఫిబ్రవరి4,ప్రభాతవార్త : మహిళలు ఆడపిల్లలు ధైర్యంగా అన్ని రంగాలలో మగవారితో సమానంగా ఎదిగి అబలలు కాదు సబలలు అని నిరూపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎంజి ప్రియదర్శిని అన్నారు.శనివారం పరిగి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ భవనాన్ని ప్రిన్సిపాల్ డిస్ట్రక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కె.సుదర్శన్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ...యువకులు డాక్టర్లు ఇంజనీరింగ్ విద్యనే కాకుండా న్యాయ విద్యను కూడా అభ్యసిస్తే దేవాలయాల లాంటి న్యాయాలయాలలో సేవలందించేందుకు మంచి అవకాశాలుంటాయన్నారు.పరిగి న్యాయస్థానంలో దాదాపు 2500 కేసులు ఆ పరిష్కృతంగా ఉన్నాయని ఒక న్యాయధికారి మాత్రమే సమస్యలను పరిష్కరించలేడని తెలుపుతూ..కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ ఆధాలత్‌లను వినియోగించుకోవాలని అన్నారు.పరిగి మండలంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి లోక్ అదాలత్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇరువక్షాల వారు రాజీ పడి సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలి అన్నారు.ఈ నెల 11న నిర్వహించు లోక్ అదాలత్‌లో ఇరువర్గాల వారు రాజీ పడి కేసులు పరిష్కరించుకోవాలని,ఇందుకు కోర్టు ఫీజు కూడా ఉండదని అన్నారు.బార్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు పరిగి కోర్టు ఆవరణలో అవసరమైన అదనపు కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లయితే చీఫ్ జస్టిస్‌తో మాట్లాడి భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.బార్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు మహిళ న్యాయవాదులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బార్ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని బార్ అసోసియేషన్ సభ్యులు కూడా ఇందులో కూర్చుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. అంతకుముందు కోర్టు ఆవరణలో ఆమె మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్ కె.సుదర్శన్ మాట్లాడుతూ... కార్యాలయాలు పనికి అనుకూలంగా,మంచి సౌకర్యాలతో ఉన్నట్లయితే మంచి వాతావరణంలో ఎక్కువ పని చేయుటకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణం వల్ల న్యాయవాదులకు మంచి సౌకర్యాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ న్యాయమూర్తి డి.బి శీతల్,వికారాబాద్ జూనియర్ న్యాయమూర్తి కె.శ్రీకాంత్,పరిగి జూనియర్ జడ్జి వి.హరికుమార్,వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదవ రెడ్డి,పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నరేందర్ యాదవ్,అడిషనల్ ఎస్పీ మురళీధర్ రావు,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి,తాహసీల్దార్ రాంబాబు,ఎంపిడివో శేషగిరి శర్మ,బార్ అసోసియేషన్ సభ్యులు,అడ్వకేట్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో కాడెద్దులతో ఊరేగింపు

కాడెద్దులతో ఊరేగింపు నిర్వహిస్తున్న రైతులు

కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త ఎల్లమ్మ తల్లీ పిల్లపాపలను చల్లంగా చూస్తు వచ్చే సంవత్సరం సాగు చేసే పంటల్లో మంచి దిగుబడులు వచ్చేలా ఆశీర్వదించాలని కోరుతూ రైతులు కాడెద్దులతో బండ్ల ప్రదక్షిణలు నిర్వహించారు.ప్రజలు ఆరాధ్యదైవంగా భావించే బండల ఎల్లమ్మ దేవత జాతర ఉత్సవాల్లో రెండవ రోజు శనివారం పట్టణానికి చెందిన రైతులు పోటీపడి కాడెద్దులతో ఊరేగింపుగా చేరుకొని ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు.జాతరలో ఎద్దులతో ప్రదక్షిణలు చేస్తే ఎల్లమ్మతల్లీ దీవెనలతో పంటలు బాగా పండుతాయని ఈ ప్రాంత రైతుల ప్రగాఢ విశ్వాసం.ప్రతి సంవత్సరం మాదిరిగానే సాంప్రదాయబద్ధంగా ఉదయాన్నే ఎద్దులను శుభ్రపరిచి రంగులను వేసి వస్త్రాలతో ప్రత్యేక అలంకరణలు చేసి పోటాపోటీగా కాడెద్దులను దప్పులతో పట్టణంలో ఊరేగిస్తు దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు.ఇందుకుగాను దేవాలయ కమిటీ నిర్వహకులు, అచ్చుతారెడ్డి,రామకృష్ణారెడ్డి,గోపాల్ తదితరులు ఏర్పాట్లతో పాటు జాతర ఉత్సవాలను పర్యవేక్షించారు. గ్రామదేవతగా పేరొందిన ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు రెండవ రోజు కూడ వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.మూడురోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాల్లో రోజు ఓ కార్యక్రమంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు.జాతర ఉత్సవాల్లో శాంతిభద్రల పరిరక్షణకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

అమ్మవారికి ఎమ్మెల్యే రాజేందర్ ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో శనివారం రాత్రి కట్టమైసమ్మ అమ్మవారిని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఈటలను ఆహ్వానించగా ఆయన విచ్చేసి నూతన దేవాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆలయంలో ఈటల కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని ఎల్లప్పుడూ ప్రజాసేవలోనే ఉంటామని అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. తాళ్లకుంట చెరువు కట్టపై పురాతనమైన కట్టమైసమ్మతల్లి గుడిని జీర్ణోద్ధరణ చేసి కొత్త ఆలయం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఈటలకు ప్రజాప్రతినిధులు, నాయకులు స్వాగతం పలికి ఆలయం ఆవరణలో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, మండల బిజెపి అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ఉపసర్పంచులు కట్ట సత్యనారాయణ గౌడ్, మాయ నరేశ్, మత్యకారుల సహకార సంఘం అధ్యక్షులు నిరుడి లింగం, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామో దర్‌రెడ్డి, వార్డుసభ్యులు, నాయకులు వినోద్, హరిబాబు, కుమార్, శ్రీకాంత్, నవీన్, విజయ్, శ్రీరాములు, సురేశ్, అరవింద్ పాల్గొన్నారు.

కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేందర్

మంత్రి మల్లారెడ్డిని కలిసిన జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు

మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలిసిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డిని మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు పలువురు శనివారం ఉదయం కలిశారు. ఈ నెల 10వ తేదీన తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించటానికి మంత్రిని జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులుగ వెళ్లి కలిసినట్లు జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్‌తో ఆటు టిఎన్‌జిఓస్ కేంద్ర కమిటీ సభ్యులు పాలుబాయి ఈశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు హరి, కోశాధికారి భగత్, కలెక్టరేట్ యూనిట్ ప్రసిడెంట్ జేమ్స్‌దాస్, మెడికల్, అండ్‌హెల్త్ ఫోరం అధ్యక్షులు సత్యం, మినిస్టీరియల్ ఫోరం ప్రసిడెంట్ సంజయ్‌సింగ్, మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి రామ చంద్రం తదితరులు పాల్గొన్నారు

వివాహితపై అత్యాచారయత్నం...

-నిందితుడు అరెస్ట్, రిమాండ్ -బాధిత మహిళ భర్త, నిందితుడు స్నేహితులు కావటంతోనే ఈ సంఘటన చోటుచేసుకున్న వైనం

శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ఓ వివాహిత మహిళపై ఓ వ్యక్తి అత్యాచార యత్నం చేయటంతో ఆ నిందితున్ని పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం సాయంత్రం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన సిఐ సుధీర్‌కుమార్ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట మండలం తూంకుంటలో బాధిత మహిళ, భర్త నివాసం ఉంటున్నారు. అయితే బాధిత మహిళ భర్త, నిందితుడు చక్రధర్‌గౌడ్ (సిద్దిపేట్‌కు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి) ఇద్దరు స్నేహితులు అని అన్నారు. 2023జనవరి 31వ తేదీన రాత్రి నిందితుడు చక్రాధర్‌గౌడ్ జీడిమెట్లలో తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్నారు. దీనికి తూంకుంటలో ఉంటున్న బాధిత మహిళ యొక్క భర్తను కూడ ఈ పార్టీకి ఆహ్వానించారు. ఈ పార్టీలో పాల్గొన్న బాధిత మహిళ యొక్క భర్త మద్యంను సేవించారు. ఆ తరువాత నిందితుడు చక్రాధర్‌గౌడ్ బాధిత మహిళ భర్తకు తిరిగి ఇంటికి వెళ్లటానికి వెహికిల్ లేకపోవటంతో అతనిని ఇంటి దగ్గర దింపేందుకు స్నేహితులతో కలిసి స్కార్పియో కారు, జీప్‌కార్లలో వచ్చి బాధిత మహిళా భర్తను అదే రాత్రి తూంకుంటలోని ఇంటి దగ్గర దించినట్లు పోలీసులు తెలిపారు. కొంత సేపటి తరువాత చక్రధర్‌గౌడ్, అతని స్నేహితులు తమ కారులలో అక్కడి నుంచి వెళ్లిపోతుండగ బాధిత మహిళ యొక్క భర్త బైక్‌ను తాను అల్వాల్‌లో ఉంచినందున అల్వాల్ వరకు తమతో పాటు వస్తానని చెప్పినట్లు తెలిపారు. ఆ తరువాత చక్రధర్‌గౌడ్ అతడిని తన స్నేహితుడు బన్ను కారులో కూర్చోబెట్టి వారిని ముందు వెళ్లమని తాను తరువాత వస్తానని చక్రధర్‌గౌడ్ వాళ్లను ముందుగా పంపించినట్లు తెలిపారు. వారు వెళ్లిన తరువాత చక్రధర్‌గౌడ్ తన కారు దిగి మళ్లీ బాధిత మహిళా ఇంటికి వెళ్లి తలుపు తట్టాడని అన్నారు. అయితే బాధిత మహిళ భర్తనే ఇంటికి వచ్చాడేమోనని భావించి సదరు మహిళా తలుపులు తెరిచినట్లు తెలిపారు. నిందితుడు చక్రధర్‌గౌడ్ బలవంతంగ ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలిపారు. బాధిత మహిళను పట్టుకుని బలవంతంగ అత్యాచారం చేయటానికి ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. దీంతో బాధిత మహిళ అతడి నుంచి తప్పించుకుని గట్టిగ అరిచే ప్రయత్నం చేయగ నిందితుడు చక్రధర్‌గౌడ్ అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. బాధిత మహిళ వారు ఆలస్యంగా ఫిర్యాదు చేయటం జరిగిందని, ఈ కేసుకు సంబంధించి ఓ వివాహిత ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. బాధిత మహిళ వివరాల ప్రకారం విచారణ చేపట్టి నిందితుడు చక్రధర్‌గౌడ్‌ను శనివారం అదుపులోకి తీసుకుని విచారించి అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు సిఐ సుధీర్‌కుమార్ తెలిపారు. అయితే నిందితుడు చక్రధర్‌గౌడ్ సిద్దిపేట్ ప్రాంతానికి చెందిన వాడని, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారని అన్నారు.

బాధిత మహిళ భర్త, నిందితుడు చక్రధర్‌గౌడ్ ఇద్దరు స్నేహితులని అన్నారు. నిందితుడు బాధిత మహిళతో తన వద్ద డబ్బు ఉందని, తన వెంట ఉండాలని అనటం, బలత్కారం చేసే ప్రయ త్నం చేయటం, ఆమె అరిచేసరికి నిందితుడు పారిపోవటం జరిగిందని అన్నారు. బాధిత మహిళ ఫిర్యాదుతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి నిందితుడు చక్రధర్ గౌడ్‌ను పట్టుకుని పోలీసులు విచారించటం జరిగిందన్నారు. శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐతో పాటు ఎస్ఐలు వీరశేఖర్, రవ

కార్ల రేసింగ్‌కు అందరూ సహకరించాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో అతి త్వరలో జరిగే కార్ల రేసింగ్‌నకు స్థానికంగా ప్రజలు, వాహనదారులు సమన్వయంతో సహకరించాల్సిన అవసరం ఉందని ఇటు ట్రాఫిక్, అటు లా అండ్ ఆర్డర్ పోలీసులు, పలువురు అధికారులు పేర్కొంటున్నారు. ఖైరతాబాద్ ఫ్లైఓవర్ చౌరస్తా, ఎన్టీఆర్ మార్ట్, ఐమాక్స్ తదితర ప్రాంతాలలో కారు రేసింగ్ జరుగుతున్న దృష్ట్యా రేసింగ్ పూర్తయ్యేంత వరకు సహకరించాలని వారు కోరుతున్నారు. గతంలో జరిగిన రేసింగ్‌నకు సహకరించినట్లే జరుగబోయే కార్ల రేసింగ్‌నకు అందరూ కొందరు పోలీసు అధికారులు సూచిస్తున్నారు. ఆయా మార్గాల వెంట స్థానికంగా పలువురు ప్రజలు, వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉందన్న నేపథ్యంలో ముందుగానే అందరిలో సూచిస్తున్నట్లు వారు చెబుతున్నారు.

7న మాత రమాభాయి అంబేద్కర్ జయంతి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మాత రమాభాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు ఈ నెల 7వ తేదీన ఘనంగా జరుగనున్నాయి. రమాభాయి అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించనున్నారు. రమాభాయి జయంతి వేడుకలు ఖైరతాబాద్, చింతల్ బస్తీ, తుమ్మలబస్తీ, వీర్‌నగర్ ప్రాంతాలలో జరుగుతాయి.

సామ్రాట్ విక్రమాదిత్య ఉత్సవాల భూమి పూజ

పూజలు నిర్వహిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ లోని హెచ్ఎంటి గ్రౌండ్స్‌లో ఈనెల 10,11,12 తేదీలలో జరగబోయే సామ్రాట్ విక్రమాదిత్య ఉత్సవాల కోసం శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్‌రావు, కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, టీటీడీ బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, బిజెపి రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జి.జి.వై.ఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అప్జల్‌గంజ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: అబిడ్స్‌లోని చారిత్రాత్మకమైన ముత్యాలమ్మ దేవాలయంలో జరుగుతున్న మహోత్సవ వేడుకలల్లో గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, మల్లికార్జున్, సతీష్‌గౌడ్, జయశంకర్ పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కొంతం దీపిక

రెజిమెంటల్ బజార్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం ఆమె రెజిమెంటల్ బజార్, చాపల బావి, కుమ్మరిగూడ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగు నీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని, డ్రైనేజీలు తరుచుగా పొంగి పొర్లుతున్నాయని, రోడ్లు, అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీర వర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రోడ్డును ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారంలోని రాజీవ్‌గృహకల్పలో రూ.38లక్షలతో చేపట్టిన రోడ్డును శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సహకారంతో డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని, ప్రతి కాలనీ, బస్తీలలో మౌళిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే అసంపూర్తిగా ఉన్న భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి త్వరి తగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జీడిమెట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని భాగ్యలక్ష్మీ కాలనీ, సుభాష్‌నగర్ ఆటో స్టాండ్, గంపలబస్తీ, వెంకటాద్రినగర్, అయిమాత టెంపుల్, సుభాష్‌నగర్ ఇండస్ట్రియల్ తదితర ప్రాంతా లలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ ఉండదు.

వైభవ్‌నగర్ కాలనీలో రెండు కోట్లతో అభివృద్ధి పనులు

పార్కులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కాలేరు వెంకటేష్. చిత్రంలో పద్మా వెంకట్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని వైభవ్‌నగర్‌కాలనీ రెండు కోట్ల రూపాయల తో పలు అభివృ ద్ధి పనులు చేపట్టడం జరిగిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. ఇందులో ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా మరికొన్ని పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. శనివారం నాడిక్కడ డివిజన్ కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పార్కు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. గాయిత్రి నగర్ నుంచి వైభవ్ నగర్ వరకు రోడ్డు నిర్మాణం చేట్టాలని, పార్కును అందంగా తీర్చిదిద్దాలని, వరదనీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పదిస్తూ వైభవ్ నగర్ పార్కును 75 లక్షలతో అందంగా, ఆహ్లాదకరంగా సుందరంగా తీర్చిదిద్దుతామని, పార్కులో ఫౌంటేన్, చుట్టు చైన్ లింక్ మెష్, బల్లలు, పచ్చటి గడ్డి పరుపు, అందమైన మొక్కలను ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణాన్ని 30 లక్షలతో చేపడుతున్నామని, సిజన్స్ హాస్పటల్ వద్ద 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పూర్తియిందని, గీతా కాన్వేంట్ స్కూల్ వద్ద 14 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని, వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారిస్తామని వివరించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రవి, హుస్సేన్, కాలనీ ప్రతినిధులు డాక్టర్ చారి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, సిద్ధార్థ, వేణుగోపాల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాదయాత్రలు

గజ్జల యోగానంద్

కాలనీలలో పర్యటిస్తున్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్‌లలో సమస్యల పరిష్కా రమయ్యే వరకు నిరంతరం పాదయాత్ర కొనసాగుతుందని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో విజయనగర్, సాయినగర్ నందూ ప్రజా సమస్యలను తెలుసుకొనుటకు యోగానంద్ పర్యటించారు. జిహెచ్ఎంసి వాళ్ళు శుభ్రం చేసిన కాలువలో చెత్త తీసి అదే రోడ్లమీద వేసి వెళ్ళిపోతున్న పరిస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ స్థంబాల కొరత చాలా ఉందని విద్యుత్ తీగలు సరైన పద్ధతిలో లేక నేలపైకి ఒరుగుతున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోన చెందుతున్నారని యోగానంద్ పేర్కొన్నారు. వీదిదీపాలు లేక 6 దాటితే బయటికి వెళ్ళా లి అంటే భయంగా ఉందని రోడ్డు గుంతలు గుంతలుగా ఉండడంతో ఎక్కడపడిపోతా మేమోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని యోగానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజిత్‌వర్మ, రవీందర్, రామరాజు, రఘు, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఉప విద్యాశాఖ అధికారి చిరంజీవి

అమరావతి స్పోర్ట్స్‌డేలో పాల్గొన్న ఉప విద్యా శాఖ అధికారులు చిరంజీవి, స్వరూప రాణి తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభకనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముషీరాబాద్ ఉప విద్యా శాఖ అధికారి చిరంజీవి, డిప్యూ టీ ఐఓఎస్‌లు శ్రీనివాస్ రాజ్, స్వరూప రాణిలు తెలిపారు. శనివారం సికింద్రాబాద్ మేడిబావిలోని అమరా వతి గ్రామర్ హై స్కూల్‌లో నిర్వహించిన మోడల్ వింగ్ పూనతన్ -23 స్పోర్ట్స్‌డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమరావతి విద్యా సంస్థల నిర్వాహకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్‌లు ప్రసన్న లక్ష్మి, కవితా రెడ్డి, వినా రెడ్లిలతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ రేస్, షాట్‌పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చేర్స్ వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు ట్రోఫీ ప్రశంస పత్రాలు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

రాజేంద్రనగర్‌లో హాత్‌సేహాత్ జోడోను విజయవంతం చేస్తాం : జ్ఞానేశ్వర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హాత్‌సేహాత్ జోడో యాత్ర విజయవంతం చేస్తామని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి తెలుపుతున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేస్తామని పిసిసి ప్రధాన కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌కు వెళ్లి పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కలిసి హాత్‌సేహాత్ జోడో యాత్రపై జ్ఞానేశ్వర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజలు విసిగి వేసారి పోయారని, సంక్షేమం- అభివృద్ధి సమానంగా పరుగులు పెట్టాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న కసితో ఉన్నారన్నారు. దశాబ్దాల కాలంగా దేశాన్ని ఏలిని హస్తం పార్టీ పదేళ్ల కాలం అధికారంకు దూరమవ్వగానే ప్రజలు తల్లిలేని బిడ్డల్లా సమస్యల వలయంలో పడి విలవిల్లాడుతున్నారన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించే సమర్థత ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మున్సిపాల్టిలు, ఒక కార్పోరేషన్, నాలుగు గ్రేటర్ డివిజన్లు, ఇతర పంచాయతీలలో అన్నింటిలో సమావేశాలు నిర్వహించి హాత్‌సేహాత్ జోడా కార్యక్రమంను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ శాఖ ఉపాధ్యక్షులు నరేంద్ర, శంషాబాద్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, మైలార్‌దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు ధనంజయ, బిబ్లాక్ అధ్యక్షులు ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి వ్యక్తుల అరెస్టు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: నిబంధనాలకు విరుద్ధంగా గంజాయి, మత్తు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.నవనిత తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్‌కు చెందిన సౌఖల్ అలీ, బషీర్ మహ్మద్ అనే ఇద్దరు అన్నదమ్ములు కలిసి ద్విచక్రవాహనంపై సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయిని రెగ్యులర్ కస్టమర్లకు విక్రయిస్తున్నారు. ప్యారడైజ్ సర్కిల్ వద్ద ద్విచక్రవాహనంపై గంజాయిని తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని వారి నుంచి కిలో గంజాయి, 200 గ్రాముల పాపీ స్ట్రా అనే మత్తు పదార్థాలతో పాటు వారు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు సిఐ నవనిత తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యవహరించిన ఎస్ఐలు ప్రేమ్‌కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్, మధులను అభినందించారు.

వైభవంగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో టీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధి ఎన్టీఆర్ నగర్ కాలనీలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యడు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని వేడుకున్నానన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల పావని, రాజేశ్వరి, రాఘవేంద్రరావు, ఆలయ చైర్మన్ మంజునాథ్,శోభారాణీ, బీఆర్ఎస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ చొరవతో పీపుల్స్ పార్కులో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

పార్కును సందర్శించిన కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: చిక్కడపల్లి లోని పీపుల్స్‌పార్కు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పార్కులో గత కొన్ని నెలలుగా విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో స్థానిక కాలనీవాసులు చేసిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పర్యటించారు. గత మూడు నెలలుగా కరెంట్ బిల్లు చెల్లించని కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేశారన్న విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ వెంటనే విద్యుత్తు శాఖాధికారులతో చర్చించి త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. అదే విధంగా పార్కులో ఉన్న నీటి బోరును మరమ్మత్తు చేయించి త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్, కాలనీవాసులు అధ్యక్షుడు గంగరాజు, శివకుమార్, రజనీకాంత్, మోహన్‌గౌడ్, రమేశ్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని నల్లకుంట టైమ్ కిడ్ స్కూల్(నల్లకుంట) ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆ స్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సామాజిక సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు తమ విద్యాసంస్థ తరఫున ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని సత్కరించారు.

సిపిని కలిసిన గోల్నాక కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

సిపి సి.వి ఆనంద్‌తో కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి.ఆనంద్‌ను గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గోల్నాక డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను సిపికి వివరించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

స్థానికంగా ఉండే పోస్టాఫీసుల్లోనే పింఛన్ అందేలా కృషి చేస్తాం

బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని డాన్‌బాస్కో పోస్టాఫీసు వద్ద పించన్ కోసం నిలబడ్డ వృద్ధులతో మాట్లాడుతున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఆసరా పించన్లను స్థానికంగా ఉండే పోస్టాఫీసుల్లోనే అందేలా కృషి చేస్తామని బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తెలిపారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న డాన్‌బాస్కో పోస్టాఫీసు వద్ద ఆసరా పించన్ల కోసం లైన్లలో ఉన్న వృద్ధులను కలిసి మాట్లాడారు. వారికి బిస్కెట్ పాకెట్లు, వాటర్ బాటెళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోస్టాఫీసు వద్ద ఆసరా పించన్లు వారం రోజుల పాటు పంపిణీ చేస్తారని, వృద్ధులు అందరూ ఒకే రోజు వచ్చి ఇబ్బందులు పడవద్దని, రెండు రోజులకు ఓ ప్రాంతం వారు వచ్చి తీసుకుంటే ఇబ్బందులు రావన్నారు. ఒకే సారి 300మంది వచ్చి తోసుకోవడం, ఇబ్బందులు పడడం సరైంది కాదన్నారు. పోస్టాఫీసు ఉన్నతాధికారులతో చర్చించి ఎక్కడికక్కడే పించన్లు అందేలా వృద్ధులకు హామీనిచ్చారు. కాటేదాన్, అత్తాపూర్, శివరాంపల్లి, బహదూర్పరా ప్రాంతాలకు చెందిన వృద్ధులకు ఆయా ప్రాంతాలలోని పోస్టాఫీసుల్లోనే అందిస్తామన్నారు. మేయర్ మహేందర్‌గౌడ్ హామీపట్ల వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ నెల పది కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి పించన్లు తీసుకెళ్లడంతో తాము తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని, మాకు స్థానికంగానే అందిస్తే మేలు చేసినవారవుతారని వృద్ధులు పేర్కొన్నారు.

గుర్తు తెలియని యాచకుడు మృతి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: గుర్తుతెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. వివరల్లోకి వెళితే.. గత కొంత కాలంగా కొంపల్లిలోని బొల్లారం రోడ్డు సమీపంలో 45-50సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి యాచకుడిగా ఉంటూ అక్కడే పడుకుంటున్నాడు. శుక్రవారం సాయంత్రం బొల్లారం రోడ్డు సమీపంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నాడని పేట్‌బషీరాబాద్ పోలీసులకు స్థానికులు సమాచారం అందిచారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గృహిణి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఇంటి నుంచి బయటకు వెళ్ళిన గృహిణి అదృశ్యమైన సంఘటన శనివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన మేకల రాజిరెడ్డి, సుహాసినిని పదేళ్ళ క్రితం వివాహ చేసుకొని ఇద్దరు పిల్లలతో నగరానికి వసల వచ్చి సుచిత్రా బ్యాంక్‌కాలనీలో ఉంటున్నారు. రాజిరెడ్డి దుండిగల్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, భార్య సుహాసిని గృహిణిగా ఇంట్లోనే ఉంటుంది. ఈ క్రమంలో గత సంవత్సర కాలంగా ఇరువురికి తరచు గొడవలు జరుగుతుండడంతో భార్య సుహాసిని పుట్టింటికి వెళ్ళిపోయింది. రాజిరెడ్డి అత్తగారింటి వెళ్ళి భార్యకు నచ్చజెప్పి పెద్దల అంగీకారంతో ఇంటికి తీసుకువచ్చినా భర్తతో 3నెలలుగా మాట్లాడటం మానేసింది. అయితే ఓ రోజు భర్త రాజిరెడ్డికి ఫోన్ చేసి బాబును స్కూల్ నుంచి ఇంటికి తీసుకురావాలని తెలిపి ఫోన్ కటేచేసింది. రాజిరెడ్డి ఇంటికి వచ్చి చూసేసరికి కూతురు ఒంటరిగా ఉండడం గమనించి ఆమెను అడుగగా అమ్మ ఇంటి నుంచి వెళ్ళిపోయిందని తెలిపింది. రాజిరెడ్డి చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల ఇళ్ళలో విచారించినా ఆచూకీ లభించకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పాదయాత్రలతో సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే మాధవరం

పద్మావతి నగర్‌లో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు పాదయాత్రలు నిర్వహించి సమస్యలు సృష్టించి వాటి పరిష్కారానికి తగిన విధంగా కృషిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం డివిజన్ పరిదిలోని బస్తీల కాలనీలలో రూ.3కోట్ల 50లక్షల వ్యయంతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిదిలోని బస్తీల కాలనీలలో దాదాపుగా అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా తొందర లోనే పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి కోసం అడిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ , మం త్రి కేటీఆర్ నిదులు కేటాయించడం జరిగిందని వాటితో మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు పూర్తిచేయనున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షు లు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి అహ్మద్, సలీమ్, సయ్యద్‌రియాజ్, జావేదుద్దీన్, పార్వతమ్మ, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8,9 తేదీల్లో ఛలో ఢిల్లీ

బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య

పోస్టర్ ఆవిష్కరిస్తున

ఆవు పాలు అమృతం...

-మూగజీవాలపట్ల ఉదారస్వభావాన్ని చాటిన సర్పంచ్

నందిగామలో మూగ జీవాలకు అరటి పండ్లు అందజేస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ ఫిబ్రవరి4,ప్రభాతవార్త :

ఆవు పాలు అమృతం అంటారు.అమ్మలేని శిశువులకు ఆవుపాటు బూస్ట్ తో సమానం..ఆలాంటి గోమాతను పూజిస్తే సర్వరోగాలు తొలిగి సౌభాగ్యాలు కలిగి సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి.అంత పవిత్రతతో ఉన్న గోమాతను పూజించే అదృష్టం,అరుదైన అవకాశం కొద్దిమందికే లభిస్తుంది.నందిగామ మండల కేంద్రంలో కొత్తగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వరనయంలో నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తిరుగుముఖంలో ఆయనకు గోవులు,చిన్న లేగ దూడలు కనిపించాయి.సత్వరమే ఆయన అరటిపండ్లు కొనుగోలు చేసి మూగజీవాలకు ఆహారంగా అందించి మూగ జీవాలపట్ల ప్రేమను, ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.నోరు లేని మూగ జీవాలపట్ల ఉదార స్వభావాన్ని ప్రదర్శించి లీడర్ అంటే ఇలా ఉండాలని అనిపించుకున్నారు.సర్పంచ్ వెంట వార్డు సభ్యుడు ఈశ్వర్ యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ రాంబాబు,హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు,బలిజ లింగం ,తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నాగారం ఫిబ్రవరి4,ప్రభాతవార్త :

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన మీసాల భిక్షపతి అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సమాచారం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న మృతుని కుమారుడు మీసాల నవీన్‌కు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నాగారం ఫిబ్రవరి4,ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంగ హరిబాబు అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 18వ.వార్డు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ట్రినిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ హరిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 112 మంది బిపి,షుగర్,థైరాడ్,తదితర పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ఎస్.డిఎస్ రాజు,డాక్టర్ ప్రగతి,అమృత రాజ్,పంగ శ్రీహరి,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

మాజీ జడ్పివైస్ చైర్మన్ నవీన్ రెడ్డి ఔదార్యం

-నవీన్ రెడ్డిని సన్మానించిన ఆలయ పూజారులు

మాజీ జడ్పివైస్ చైర్మన్ నవీన్ రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి కాలనీ అగస్టిన్ రెడ్డి తదితరులు

నందిగామ ఫిబ్రవరి4,ప్రభాతవార్త:

సంచలన రాజకీయాలకు మారుపెరైన మాజీ జడ్పివైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి ఆధ్యాత్మిక సేవలో తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.నందిగామ మండలం చెగూరు గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి కాలనీలో ఉన్న పునీత సెయింట్ ఫ్రాన్సీస్ చర్చి 75వ సంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవీన్ రెడ్డి దైవ సన్నిధి వెదుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పునీత సెయింట్ ఫ్రాన్సీస్ చర్చి వేదుకల్లో పాల్గొన్నడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.చర్చి 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా తాను 75 కిలోల వెండి గంటను చర్చికి బహుకరిస్తున్నట్లు హామి ఇచ్చారు.సుమారు రూ.2లక్షలపైగా విలువ చేసే వెండి గంటను చర్చికి బహుకరిస్తున్నందుకు ఆలయ విచారణ గురువులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి సేవలను కొనియాడుతూ..ఆలయ పూజారులు సైవన్ రెడినడ,పాతీమాపూర్ ఐటిఐ డైరెక్టర్ లూర్థుమరెడ్డి,చెగూరు సింగిల్ విండో డైరెక్టర్ మర్రెడ్డి,ఎస్.ప్రకాశ్ రెడ్డి, అగస్టీన్‌రెడ్డి,అనిల్‌రెడ్డి,చిన్నపు రెడ్డి,కాలనీ వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

యువకులకు క్రికెట్ కిట్ అందజేత

తలకొండపల్లి ఫిబ్రవరి4,ప్రభాతవార్త :

యువత క్రీడా రంగాల్లో రాణించాలని సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల చెన్నారం గ్రామ యువకులకు సర్పంచ్ తీపిరెడ్డి స్వప్నభాస్కర్ రెడ్డి క్రికెట్ కీట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువకులు క్రీడా రంగాల్లో రాణించి ఎదగాలని వారికి రూ.7వేల 500తో క్రికెట్ కిట్‌ను అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలల్, వెంకట య్య,మల్లేష్,సురేష్,శ్రీశైలం,నరేష్ నాయక్,హర్షత్, శ్రీశైలం, శివ,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఫిబ్రవరి4,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది.ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దహన సంస్కారాల నిమిత్తం 3వేల రూపాయలను ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య గౌడ్, సప్పిడి రమేష్,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గోపాల్ గౌడ్,నరిసంహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

-హైకోర్టు జడ్జీ ఎం.జి.ప్రియదర్శిని

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

భారత రాజ్యాంగంను అనుసరించి పార్లమెంటు చట్టాలను చేస్తుందని, అట్టి చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎం.జి.ప్రియదర్శిని అన్నారు. శనివారం జిల్లా కోర్టు కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో వివిధ చట్టాల అమలు తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందులో భాగంగా వైద్య, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు శాఖల ద్వారా చేపట్టిన పనుల అమలుతీరును ఆయా శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఫోక్సో చట్టం బాధితులు ప్రభుత్వ ఆసు పత్రులకు వచ్చినప్పుడు వైద్యాధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు అందజేస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. విద్యాశాఖలో చాలామంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారని, వారి పట్ల తీసుకున్న చర్యల విషయమై విద్యాశాఖ అధికారిని అడగగా, జిల్లాలో 632 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అవ్వగా, వారిని కౌన్సిలింగ్ చేసి తిరిగి పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎక్కువ శాతం మంది అమ్మాయిలు ఉన్నారని న్యాయమూర్తి దృష్టి తీసుకువచ్చారు. జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇలాంటి వివాహాలు చేసేవారు ప్రతి ఒక్కరూ శిక్షార్హులని వారికి తెలియజేసి కౌన్సిలింగ్ చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు, భిక్షాటన, నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు అధికారులు విశేష కృషి చేయాలని కోరారు. ఫోక్సో కేసులపై పోలీసు శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఎక్కువమంది విద్యార్థి దశలో ఉన్న వారేనని, ప్రత్యేకంగా కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ కృషి చేయాలన్నారు. ఫోక్సో చట్టం క్రింద బాధితులకు ఎప్పటికప్పుడు నష్టపరిహారం అందించాలని తెలిపారు. సఖి సెంటర్ ద్వారా పోలీసు శాఖ సహకారంతో భార్యాభర్తల కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కరించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతి ఒక్కరికి న్యూట్రిషియన్ ఫుడ్ అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వికారాబాద్ జిల్లాను వెనుకబడిన జిల్లా అని అనకుండా.. జిల్లా అధికారులందరూ కొత్త జిల్లా ఏర్పడినందున అబివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బిక్షాటన చేసే పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని తెలిపారు. చైల్డ్ లైన్, రెవెన్యూ, పోలీసు శాఖలు బిక్షాటన చేసేవారికి కౌన్సిలింగ్ చేసి అవసరమైన రేషన్ కార్డులు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డులు ఇచ్చి భిక్షాటనలు నిర్మించాలని సూచించారు. నేటి యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా పోలీసు శాఖ చర్యలు చేపట్టాలని అన్నారు. పేద ప్రజలకు జిల్లా లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు అందించేందుకు బార్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే అధికారులు వారికి మేమున్నామని భరోసా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కే.సుదర్శన్, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్, అడిషనల్ ఎస్పీ మురళీధర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాధవరెడ్డి, సీనియర్ న్యాయమూర్తి డి.బి.శీతల్, జూనియర్ న్యాయమూర్తి కే.శ్రీకాంత్, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువలా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

-నేడు స్వామి విమాన రథోత్సవం



ఎదులాబాద్‌లో వేణుగోపాలస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శనివారం శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శని వారం ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక అలంకరించిన మండపంలో శ్రీస్వామి తిరుకళ్యాణం జరిపారు. వేదపండితుల మంత్రోచ్చారణాలు, భక్తుల గోవిందనామస్మరణ మధ్య రుక్మిణీ, సత్యభామ, శ్రీవేణుగోపాలస్వామిలకు కళ్యాణం నిర్వహించారు. పలువురు దంతపలు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేసి అన్నదానం నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు అంబారీపేట అప్పలాచార్యులు కుటుంబికులు కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామి విమాన రథోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు కళ్యాణంలో పాల్గొన్నారు.

విచారణ చేసి స్థలాల యాజమానులకు న్యాయం చేయాలి

-దస్తావేజులు ఉన్నా కడీలు ధ్వంసం చేశారని ఆవేదన

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని శ్రీనిధి ఇంపీరియల్ పార్కులో ప్లాట్ల కల్గిన వారికి న్యాయం చేయాలని యాజమానులు కోరారు. కొండాపూర్ సర్వే నంబర్లు 61, 62, 63, 67లలోని 2000 సంవత్సరంలో 31 ఎకరాలలో శ్రీనిధి ఇంపీరియల్‌పార్కు పేరుతో వెంచర్ చేసి ప్లాట్లు విక్రయించగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు స్థలాలు కొనుగోలు చేశారని తెలిపారు. కొండాపూర్‌కు చెందిన దాసరి బాల్‌రెడ్డి, దాసరి సంజీవరెడ్డిలు తమ ప్లాట్లు కడీలను తొలగించి జేసిబితో చదును చేశారని దీనిపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శ్రీనిధి సంస్థకు అమ్మిన భూమిలో పట్టాదారులతో పార్టిషన్ చేసుకోకుండా ఇప్పుడు తమ భూమి ఇక్కడే ఉందని సర్వేనంబర్లు 63, 67 లలోని ప్లాట్లను ధ్వంసం చేశారని దాదాపు 130 మంది ప్లాట్ల యాజమానులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారులు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వేచేస్తున్నారని తాము అడ్డంకులు సృష్టించలేదని తెలిపారు. తమ దస్తావేజుల్లో నమోదు చేసి న సర్వేనంబర్ల భూముల్లోనే తమ ప్లాట్లు ఉన్నాయని అధికారులు, పోలీసులు, శ్రీనిధి యాజమాన్యం విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

దస్తావేజులు ప్రదర్శిస్తున్న శ్రీనిధి ఇంపీరియల్‌పార్కు ప్లాట్ల యాజమానులు

ఘనంగా కట్టమైసమ్మ దేవాలయ విగ్రహా ప్రతిష్టాపన

-నేడు అభిషేకం, బోనాలు..ప్రజాప్రతినిధుల పూజలు

వెంకటాపూర్‌లో నిర్మించిన కట్టమైసమ్మతల్లి దేవాలయం (బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు)

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో శనివారం శ్రీకట్టమైసమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహా ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. ఆలయంలో ఈనెల 2 నుంచి అర్చకులు విగ్రహ ప్రతిష్టకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తాళ్లకుంట చెరువు కట్టపై పురాతనమైన కట్టమైసమ్మ తల్లి చిన్న దేవాలయం ఉండగా గ్రామస్తులు దాతల సహకారంతో నూతనంగా పెద్ద ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేశారు. శనివారం నిత్యపూజ, మహాపూర్వాహుతి, విగ్రహ ప్రతిష్ట, సంప్రోక్షణ, మంగళహారతి, బలిహారణ తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి అన్న సంతర్పణ చేశారు. డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మద్య బోనాలను ఊరేగింపుగా తెచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దేవాలయాన్ని ఆలయ పరిసరాలను వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం అమ్మవారికి అభిషేకం, బోనాలు సమర్పిస్తామని నిర్వహకులు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయగా సన్మానించారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, శ్రీబాలాజీ దేవస్థానం మాజీ చైర్మన్ మర్చక రాజిరెడ్డి, వార్డుసభ్యులు హరీష్, కృష్ణ, జంగయ్య, లత ప్రభాకర్, శశిరేఖ సురేశ్, నాగమణి, నాయకులు బుర్ర వెంకటేశ్‌గౌడ్, నిరుడి శ్రీనివాస్, లింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పైండ్ల గోపాల్‌రెడ్డి స్మాకర క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన అలూరు అంబేద్కర్ జట్టుకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహుమతులను అందజేశారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఇబ్రహింపల్లి–అలూరు జట్టుల మద్య ఫైనల్ మ్యాచ్ జరిగింది.అలూరు జట్టు విజేతగా నిలువగా ఇబ్రహింపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజేతగా నిలిచిన అలూరు జట్టుకు 60 వేయిల రూపాలతో పాటు ట్రోఫీ, రన్నరప్‌గా నిలిచిన ఇబ్రహింపల్లి జట్టుకు 30 వేయిల నగదుతో పాటు ట్రోఫని అందజేశారు. విజేతలకు బహుమతులను పైండ్ల మదుసూదన్‌రెడ్డి,కోండల్‌రెడ్డి,కరుణాకర్‌రెడ్డిలు బహుకరించారు. (చేవెళ్ళ – ప్రభాతవార్త)

నేడు శివ్వంపేటకు డాక్టరేట్ అవార్డు గ్రహీత మల్లారెడ్డి రాక

శివ్వంపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:

శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ బంగారమ్మ జాతర మహోత్సవాల కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలతో పాటు డాక్టరేట్ అవార్డు గ్రహీత రొండ మల్లారెడ్డి కూడా ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఇటీవల నూతనంగా నిర్మించిన బంగారమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవంలో డాక్టర్‌రొండ మల్లారెడ్డి ప్రధాన భూమిక పోషించిన విషయం తెలిసిందే. అదివారం జరిగే జాతర మహోత్సవంలో బంగారమ్మతో పాటు పోతులింగమయ్య, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్లకు విశేష పూజలు నిర్వహించనున్నారు. అదేవి ధంగా ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మహే ష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు తదితరులు హాజరవుతున్నారని సర్పంచి అనూష అశోక్ గౌడ్, ఉప సర్పంచి సంధ్య వెంకటస్వామిలు తెలిపారు.

పుణ్యక్షేత్రంగా మారనున్న భగళాముఖి శక్తిపీఠం

శివ్వంపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మించిన అత్యంత (శక్తిపీఠం) దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రంగా మారనుంది. వివిధ రాష్ట్రాల పీఠాధిపతలు కరక మలములచే స్థాపించబడ్డ ఈ శక్తిపీఠంలో భగళాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 8, 9, 10వ తేదీలలో శివ్వంపేటలో జరు గనున్నాయి. ఇప్పటికే ఈ దేవాలయం సర్వ హంగులతో ముస్తాబైంది. ఆరు మాసాలుగా శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వర శర్మ, ట్రస్టు సభ్యులు హైకోర్టు న్యాయవాధి శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌లు పూర్తిగా శ్రమిస్తూ దగ్గరుండి దేవాలయం నిర్మా ణాన్ని పర్యవేక్షించడం జరిగింది. మూడు రోజుల పాటు వైభంగా అత్యంత భక్తిశ్రద్ధలో నిర్వహించేందుకు అమ్మవారి ట్రస్టు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఆధ్యాత్మి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరయ్యే వివిధ రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులు, మంత్రులు ప్రముఖులను ఇప్పటికే ఆహ్వానించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు హాజరయ్యే అవకా శాలు కనిపిస్తున్నారు. అంచనాలకు మించి ఈ దేవాలయం మహోత్స వాలను విజయవంతం చేయాలనే సంకల్పంతో ట్రస్టు వ్యవస్థాపకులు వెంకటేశ్వర్మ, శివకుమార్‌గౌడ్, స్థల దాత జెడ్పీటీసీ మహేష్‌గుప్త, ప్రముఖ నాయకులు పబ్బా రమేష్‌గుప్తలు శ్రమిస్తున్న విషయం తెలిసిందే.

హోమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

శివ్వంపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మించిన అత్యంత శక్తిపీఠమైన శ్రీ భగళాముఖి అమ్మవారి దేవాలయంల ప్రారంభోత్సవంతో పాటు విగ్రహప్రతిష్ట మహోత్సవాలకు హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, స్థల దాత పబ్బా రమేష్‌గుప్త రాష్ట్ర హోమంతి మహమూద్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ విప్ ధాన్యం వినయ్ భాస్కర్, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహ, ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ సలహాదారులు శేరి సు భాష్‌రెడ్డి, మంత్రులతో పాటు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు ప్రముఖులను కూడా ఆహ్వానించడం జరిగింది.

మధ్యాహ్న భోజనం యూనియన్ పోరాటంతో కార్మికుల వేతనం పెంపు

-ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి ఎస్వీ రమణ

మొయినాబాద్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :

తెలంగాన మధ్యాహ్న భోజన యూనియన్ పోరాటానికి ఫలితం వచ్చిందని కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా 2వేల వేతనం పెంచాలంటు యూనియన్ చేసిన ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతున్నట్లు జీవ నెం 8 విడుదల చేసిందని మధ్యహ్నభోజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి ఎస్వీ. రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన యూనియన్ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 2022 మార్చి 15న అసెంబ్లీలో మధ్యాహ్నం భజన కార్మికుల వేతనం 1000 రూపాయలకు అదనంగా 2వేలు పెంచుతు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేశారు, కాని సమయం గడిచిన వేతనాలు పెంచుతున్నట్లు జీవో విడుదల చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన యూనియన్ చలో హైద్రాబాద్, కమీషనర్ ఆఫీస్ ముట్టడి లాంటి అనేక పోరాటాలు చేసింది, పోరాటాల ఫలితమంతో ఎట్టకేలకు ప్రభుత్వం జీవో నెం 8 విడుదల చేసింది, ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞాతలు తెలిపారు, ఇది మన పోరాట వజయం అని ఈ పోరాటంలో పాలుపోందిన ప్రతి కార్మికునికి ఉద్యమాభివందనలు తెలయజేశారు, రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఫిబ్రవరి 6,7,8 తేదిల్లో విజయోత్సవ సభలు నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఫిబ్రవరి 12న జిల్లా కేంద్రాల్లో విజయోత్సవ సభ జిల్లా వస్తృత సమావేశం నిర్వహించి, మన కృషిని వివరించాలని తెలిపారు, ఈ సందర్భాన్ని వినియోగించుకోని మన సంఘాన్ని బలోపేతం చేస్తు, భవిష్యత్ ఉద్యమాలకు సిఐటియూ రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి, నిధి వసూలు చేయాలని నిర్దేశించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచేను ఏర్పాటు చేయాలి

-బస్తేపూర్ సర్పంచ్ నర్సింలు వినతి

చేవెళ్ళ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

బస్తేపూర్ గ్రామంలోని మైసమ్మ గుడి వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచేను ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు బస్తేపూర్ సర్పంచ్ నర్సింలు వినతి పత్రం సమర్పించారు.45కెవి ట్రాన్స్ ఫార్మర్‌కు ఏలాంటి కంచేలేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంగా మారిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ క్రీడా ప్రాంగణంకు అనుకుని ఉండటంతో పలువురు భయాందోళనలకు గురౌతున్నారన్నారు. క్రీడా ప్రాంగణం పక్కన గల ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రభుత్వ స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన దిమ్మెపై ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని కోరారు.

పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న నేతలు

తాండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ఈ నెల 8,9వ తేదీలలో చేపట్టే పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్‌తో పాటు జనగణన, కుల గణన చేపట్టాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 8,9వ తేదీలలో జరిగే హాలో బీసీ చలో

సొంత గూడికి రాకేష్ మహారాజ్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
మాజీ మంత్రి కీర్తి శే.చందు మహారాజ్ తనయుడు బషీరాబాద్ మాజీ జడ్పిటిసి ఎం.రాకేష్ మహారాజ్ కాంగ్రెస్ సొంత గూడికి చేరారు.టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు తాండూరు ఇంచార్జీ ఎం.రమేష్ మహారాజ్ నాయకత్వంలో శనివారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బషీరాబాద్ మాజీ జడ్పిటిసి ఎం.రాకేష్ మహారాజ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారసింగ్,ఉత్తమ్ చంద్,నర్సింహులు,జనార్ధన్ రెడ్డి,నార్సి రెడ్డి,పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన బిఎంఆర్

పరిగి ఫిబ్రవరి4,ప్రభాతవార్త :
పరిగి మండలంలో గడిసింగాపూర్,రూప్‌ఖాన్ పేట్ గ్రామాలలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందించిన డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అందించడం జరిగింది తను మాట్లాడుతూ ..కష్టపడి చదివితే గమ్యానికి చేరవచ్చు అని తెలియపరచడం జరిగింది.పరిగి మండలంలో ఎక్కువ మార్కులు ఎవరు అయితే తెచ్చుకుంటారో వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి ఇస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గండీడ్ పిఎసిఎస్ డైరెక్టర్ కమతం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి,రూప్‌ఖాన్ పేట్ సర్పంచ్ నరసింహ,నరేష్ యాదవ్,నర్సి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రగతికి దోహదపడే విధంగా విద్యనందించే బాధ్యత విద్యాసంస్థలదే
ప్రభుత్వ విప్ కాంతారావు

పోచారం మున్సిపల్ యంనంపేట్ రాక్ వుడ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ప్రభుత్వవిఫ్ రేగా కాంతారావును శాలువ కప్పి సత్కరిస్తున్న పాఠశాల చైర్మన్ రామానాయుడు తదితరులు

ఘటకేసర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:
సమాజ ప్రగతికి దోహదపడే విధంగా విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్ పరిధిలోని రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ 5 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి జరిగాయి. పాఠశాల చైర్మన్ రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేగ కాంతారావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ కల్గిన విద్యతో పాటు కుటుంబ విలువలు, మానవ సంబంధాలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేంది తరగతి గదులేనని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు పిల్లల తల్లితండ్రులపై ఉందని అన్నారు. కొద్ది కాలంలోనే రాక్ వుడ్స్ పాఠశాల దినదినాభివృద్ధి చెందడంపట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రపంచంలో మన విద్యార్థులు ఎక్కడైనా రాణించే విధంగా తర్ఫీదును ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రంగాల్లో విజేతలుగా నిలిచిన వారికి మోడల్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐపీఎస్ అధికారి స్నేహ మొహ్రా,ఐఎస్‌బి అసోసియేట్ డైరక్టర్ ప్రొఫెసర్ అజయ్ సింగ్, బీహెచ్ఈఎల్ శాస్త్రవేత్త డికే. శర్మ, పాఠశాల సీఈవో సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండల బిసి సంఘం అధ్యక్షుడిగా సర్పంచ్ శ్రావణ్

పెద్దేముల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:
పెద్దేముల్ మండల బీసి సంఘం అధ్యక్షులుగా మంబాపూర్ గ్రామ సర్పంచ్ ఆర్.శ్రావన్ నియామకం అయ్యారు. ఈ మేరకు శనివారం హైద్రాబాద్‌లో బీసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య చేతుల మీదుగా ఆర్.శ్రావన్‌కు నియామక పత్రం అందజేసారు.ఈ సందర్భంగా మండల బీసి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఆర్, శ్రావన్ మాట్లాడుతూ బీసి సంఘం బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన ఆర్.క్రిష్ణయ్యకు కృతజ్ఞతలు తెలుపుతు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసిల బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్య నిర్వహక సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్,రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకుర్, ఏబిఎన్ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్.నర్సిములు. మారెపల్లి తాండా సర్పంచ్ పాండు నాయక్,బిఆర్ఎస్ నాయకులు శేఖర్, వెంకటేష్, యాలాల మండల బీసి సంఘం అధ్యక్షులు లక్ష్మణచారీ, పెద్దేముల్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వడ్ల సంగమేశ్వర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముజీబ్, మాజీ డైరెక్టర్ వెంకటయ్య, కురుమ సంఘం నాయకులు చంద్రయ్య, పెంటయ్య, బాలయ్య, సాగర సంఘం సభ్యులు వై.బాలప్ప, మంతటి బుగ్గయ్య,గొబ్బురు వెంకటయ్య, కందనెల్లి గ్రామ కమిటి అధ్యక్షులు స్వరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు దేవరాజ్, నాయకులు వెంకటయ్య, మతిన్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ క్రిష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న శ్రావన్

చేసిన పనులను చెప్పటానికే యాత్ర

-ఎంకేఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణతో ప్రభుత్వ ఉద్యోగాలు
-43 సర్వే నెంబర్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి కేటాయింపు
-ప్రగతి నివేదన యాత్రలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:
ఓట్ల కోసం రాలేదు...ప్రస్తుతం ఎన్నికలు లేవు.. మీ గ్రామంలో చేసిన అభివృద్ధి వివరించటానికి...చేయాల్సిన పనులు తెలుసుకోవడానికే కోడుకు మంచిరెడ్డ ప్రశాంత్ రెడ్డి(బంటి)ని ప్రగతి నివేదన యత్రతో మీ వద్దకు పంపించానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వివరించారు.మొన్న రాత్రి మంచాల మండల కేంద్రలోని లోయపల్లి గ్రామంలో జరిగిన ప్రగతి నివేదన పాదయాత్రలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా మహిళలు సాంప్రదాయ నృత్యాలతో,మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉపాధ్యాయులను,అదేవిధంగా నాణ్యమైన భోజనం,వసతి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై ఏడాదికి లక్ష రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.గ్రామంలో ఖాలీ స్థలం ఉండి ఇంటి నిర్మణం చేసుకోవాలనుకునే వారు మీసేవలో ధరఖాస్తు చేసుకోవాలని...వారికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను అందజేయాలని నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు.గ్రామంలో గతంలో లో ఓల్టేజి సమస్య ఉండేదని సమస్య తిర్చడానికి గ్రామంలో 33కేవి సబ్ స్టేషన్ ఏర్పటు చేసీమన్నారు.గ్రామంలో సర్వే నెంబర్ 43లో ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని ఏలాంటి ఇబ్బంది లేదని భరోస కల్పించారు.గ్రామంలో సిసి రోడ్లు,అండర్ డ్రేసేజి నిర్మాణానికి రూ.15లక్షలు మంజూరు చేసారు.ఉన్నత విద్యను అభ్యాసించిన యువతకు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వార ఉచిత శిక్షణ,స్టడి మెటేరియల్,వసతి,భోజన సదుపాయం కల్పించామన్నారు.ప్రజల సహకారంలో భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.

మీసమస్య వింటాను..మీకు తోడుగా ఉంటాను
-మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

మీసమస్య వినడానికే గ్రామానికికే వచ్చాను..మీకు తోడుగా ఉంటానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు.శుక్రవారం రాత్రి లోయపల్లి గ్రామంలో ప్రగతి నివేదని పాద్రయాత్ర జరిగింది.ముందుగా మహిళలు సాంప్రదాయ నృత్యాలతో,మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సాంప్రదాయ నృత్యాలతో, మంగళహారతులతో గనంగా ఆహ్వానించిన ప్రతి ఓక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ప్రగతి నివేదన పాదయాత్ర ప్రారంభమై నేటికి 13రోజులు పూర్తయ్యింది.. నుమారు 180 కిలోమీటర్లు నడుచుకుటూ..ప్రతి గ్రామంలోని ప్రతి కాలనీల్లో.. ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజల సమస్యలు తెసుకుంటున్నానని అన్నారు.శనివారం ఉదయం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విర్యార్థులకు అందిస్తున్న మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు క్రికేట్,వాలిబాల్ కిట్లను అందజేశారు. లోయపల్లి,సలిగుట్ట తండ యువకులు క్రికేట్,వాలిబాల్ కిట్లను అందజేశారు.మండలం పరిధిలోని బండలేమూర్ గ్రామానికి చెందిన యువత బిఆర్ఎస్ పార్టీలో ప్రశాంత్ రెడ్డి (బంటి) సమక్షంలో చేరారు.పాదయాత్రలో మార్కెట్‌కమిటి చైర్మన్ చంద్రయ్య,పార్టీ మండల అధ్యక్షులు చీరాలు రమేష్,ప్రధాన కార్యదర్శి బహుదూర్,పీఏసిఎస్ చైర్మన్ పుల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు జానయ్య,మార్కెట్ కమిటీ డైరక్టర్ నారి యాదయ్య,బంటి యూత్ ఫోర్స్ వ్యస్తాపక అధ్యక్షుడు అంబోతు ప్రవీణ్,నాయకులు ధనుంజయ గౌడ్,వెంకటేష్, మారయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

మొక్కలకు కేరాఫ్ వెంకమ్మగూడ

-ఆరోగ్య వన నర్సరీ
..సంరక్షణ పనులు భేష్

వెంకమ్మ గూడలో వన నర్సరీలో మొక్కలు పెంచుతున్న దృశ్యం

పల్లే పకృతి వనంలో అడవిని తలపిస్తున్న మొక్కలు

నందిగామ ఫిబ్రవరి4,ప్రభాతవార్త :
అందరూ బాగుండాలి...అందులో నేనుండాలి అన్న భావనతో ఆరోగ్యమే మహాభాగ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం వన సంరక్షణలో ప్రాణవాయువు నిచ్చే మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. వెంకమ్మగూడ సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,నందిగామ మండలం వెంకమ్మగూడలో ఏర్పాటు చేసిన వన సంరక్షణ,మొక్కల నర్సరీ పెంపుకోసం శ్రమిస్తున్న తీరును అధికారులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.వీర్లపల్లి గ్రామ పంచాయతీ నుండి వెంకమ్మగూడ ముఖద్వారంలో ఏర్పాటు చేసిన పల్లే ప్రకృతి వనంలో మొక్కలు ఏపుగా పెరిగి పచ్చధనంతో పాటు ప్రాణవాయువునిస్తున్నాయి.ఇదిలా ఉంటే గ్రామ శివారులో వీర్లపల్లి ఉన్న స్పాంజ్ ఐరన్ పరిశ్రమ విడుదల చేసే వాయు కాలుష్యంతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిశ్రమంలో విధిగా కాలుష్య నియంత్రణ పరికరాలను అమర్చకపోవడంతో తరుచూ పోగ రావడంతో మొక్కలు ఎపుగా పెరగ లేక పోతున్నాయని దీని ప్రభావం పంట చెళ్లపై అధికంగా ఉందని ఈ ప్రాంత రైతులు వాపోతున్నారు.భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సర్పంచ్ పిలుపునిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణవాయువునిచ్చే పచ్చని మొక్కలు నాటి సమాజ హితం తమ అభిమతం భావించి సంపూర్ణ ఆరోగ్య వెంకమ్మగూడగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్, అధికారులు పనితీరుపై సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

తుర్కపల్లిలో ఘనంగా శ్రీపెద్దమ్మ తల్లి కల్యాణం..బోనాల ఊరేగింపు

-పాల్గొన్న భక్తజనం..రాష్ట్ర నాయకులు

తుర్కపల్లిలో శ్రీపెద్దమ్మ తల్లి కళ్యాణం సందర్భంగ దర్శించుకున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు, పలువురు నాయకులు

తుర్కపల్లి శ్రీపెద్దమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి,పాల్గొన్న బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు,పలువురు నాయకులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త
తుర్కపల్లి గ్రామంలో శనివారం శ్రీపెద్దమ్మ తల్లి అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమం, బోనాల పండుగ ఘనంగ జరిగింది. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు (ముదిరాజ్ సంఘం) ఆధ్వర్యంలో శ్రీపెద్దమ్మ తల్లి కల్యాణం, బోనాల పండుగను భక్తులు, గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగ మూడు రోజుల పాటు శ్రీపెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 3నుంచి 5వ తేదీ వరకు శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు అన్నదాతగ దాసరి స్వరూపముత్యాలు, దాసరి విఖిత రవిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. దీనిలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి,వైస్ఎంపిపి సుజాత, మాజీ సర్పంచు జ్యోతిసత్యనారాయణ, ఉపసర్పంచు,పలువురు వార్డుసభ్యులు, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అయితే శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం పండుగ సందర్భంగ శనివారం టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి శ్రీపెద్దమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ ఆయనను ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు సన్మానించారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల నాయకులు తుంకి బిక్షపతి, గ్రామ నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.సత్యనారాయణ, యు.వెంకటేశ, జి.రాజు, ఆర్.యాదగిరి, కె.నర్సింగ్‌రావు, ఫణిరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత శ్రీపెద్దమ్మతల్లి అమ్మవారిని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు ఆయనను సన్మానించారు. ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్ రావుముదిరాజ్, నాయకులు ఎం.అశోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనను ఆలయ చైర్మన్ దాసరి ముత్యాలు సన్మానించి సత్కరించారు. దీనిలో ఆయనతో పాటు మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావుముదిరాజ్, బిజెవైఎం నాయకులు బి.శివ, మహిళా మండల మోర్చ నాయకురాలు ఇ.జ్యోతిరెడ్డి,నాయకులు బి.రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు. శ్రీపెద్దమ్మతల్లి పండుగ సందర్భంగ భక్తులు, పలువురు నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త ః
బొంరాస్‌పేట్ మండలం బురాన్‌పూర్ గ్రామంలోఉదయం 11గంటలకు జరిగే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గోంటారని ఎమ్మేల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు.అనంతరం 17 లక్షలతో నూతన సీసీ రోడ్డుకు భూమిపూజ,5లక్షలతో ఈద్గా,ప్రహరీ గోడ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అయన కోరారు.

దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి
- పోలీసులకు ఫిర్యాదు

తాండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : గిరిజన మహిళపై దాడిచేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాలాల మండలం బషీర్‌మియా తండాకు చెందిన దేవిబాయి శనివారం తాండూరు పట్టణంలో జావిద్ వద్ద కూలీ పని చేస్తుండగా ఇందూర్ రాములు వచ్చి ఇనుపరాడ్‌తో బాబు మేస్త్రీపై దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు కూలీ పనిచేస్తున్న దేవిబాయిపై దాడి చేశాడని, కులంపేరుతో దూషిస్తూ, అసభ్యంగా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన రాములుపై చట్టపంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హత్య చేసిన ముద్దాయికి యావజ్జీవ శిక్ష
-చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్ కుమార్ వెల్లడి

చేవెళ్ళ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త
బ్రతుకు దెరువు కోసం వచ్చిన కూలీని హత్య చేసిన నిందితుడికి యావజ్జీవ శిక్షతో పాటు 12000 రూపాయల జరిమానను 9వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ హరిష తీర్పునిచ్చారని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపారు. చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్ కుమార్ కథనం ప్రకారం ...వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామానికి చేందిన బోయిని సత్తయ్య బ్రతుకు దెరువు కోసం చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి వచ్చి కూలీ పని చేసి జీవనం సాగిస్తున్నారు. 29.08.2020 నాడు మాల్కాపూర్ గ్రామానికి చేందిన ఒగ్గు శివ, కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిసున్న సత్తయ్యకు మద్యం తాపీ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలోకి తీసుకువెళ్లి హత్య చేశాడని తెలిపారు. హత్య చేసిన అనంతరం సత్తయ్య వద్ద 3000 నగదు తోపాటు మొబైల్ పోన్‌ను తీసుకుని వెళ్లిండని తెలిపారు. కెసు నమోదు చేసుకుని చేవెళ్ల సిఐ బాలక్రిష్ణా దర్యాప్తు చేశారని తెలిపారు. కెసు నమోదు చేసినప్పటి నుండి విచారణ చేయడంలో కానిస్టేబుల్స్ జె.వెంకటేష్(పిసి 2233),క్రిష్ణంరాజు(పిసి 11604),ఎస్.రఘుపతిరెడ్డి(పిసి 3141),బి.జానయ్య(హెచ్‌సి 2125)లు ముద్దాయికి శిక్ష పడేందుకు నిక్కచ్చిగా విధులు నిర్వహించారని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరంలో చిన్న పిల్లలకు మందులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

కీసర,ఫిబ్రవరి4,ప్రభాతవార్తః
నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు అన్నారు.శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో అనన్య చిల్డ్రన్స్ హస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించాని ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసరలోని అనన్య ఆసుపత్రి యాజమాన్యం యాద్గార్‌పల్లిలో చిన్న పిల్లలకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడాన్ని ఆయన అభినందించారు.అలాగే ఆసుపత్రిలో చూపించుకున్న వారికి ఒక నెల రోజుల పాటు ఉచితంగా చూస్తారని తెలిపారు.గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అనన్య ఆసుపత్రి ఎండి రాజు,డాక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి,సాహితిరెడ్డి,సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీ,సాగర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్ మార్చబడింది
-ఎస్ఐ నయుమోద్దీన్

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండల పోలీస్‌స్టేషన్ ఫోన్‌నంబర్‌ను మార్చడం జరిగిందని ఎస్ఐ నయుమోద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెట్‌వర్క్ సమస్య వలన పాత ఫోన్ నంబర్ 9490619624 స్థానంలో కొత్తగా 8712670049 నంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు,ప్రజలు ఈ కొత్త నంబర్‌కు ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని అయన తెలిపారు.

బొక్కల కంపెనీని వెంటనే మూసివేయాలి
: ఎంపిపి కొప్పు సుకన్యభాష

బొక్కల కంపెనీని పరిశీలిస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య భాష

యాచారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న ఆగ్రోఫీడ్స్ కంపెనీ పేరుతో ఉన్న బొక్కల కంపెనీని వెంటనే మూసివేయాలని ఎంపిపి కొప్పు సుకన్య భాష డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా గ్రామంలో దుర్వాసన వెదజల్లుతున్న ఆగ్రో ఫీడ్స్ కంపెనీని మూసివేయాలని గ్రామస్తులు చేపట్టిన ధర్నాకు ఆమె మద్దతు తెలిపి సదరు కంపెనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొక్కల కంపెనీ నుండి వస్తున్న దుర్వాసన నుండి గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని, వెంటనే ప్రభుత్వం దిగివచ్చి వెంటనే మూసివేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కావలి జగన్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బండ ఐలయ్య, రవీందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండాపురం కృష్ణ, చందర్‌నాయక్, సంజీవరెడ్డి, నవీన్‌రెడ్డి, నాగరాజు, లింగం, సత్యనారాయణ, విప్లవకుమార్, సైదులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాచారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
మండలంలోని నిమ్మకుంట 11 కెవి ఫీడర్ మరమ్మత్తులు చేపడుతున్నందున భానుతండా, నూన్సావత్, కెసి తండా పరిధిలో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు విద్యుత్ తీగలను సరిచేయడం, మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఘనంగా హజ్రత్ సయ్యద్ అబ్బాస్‌షా దర్గా ఉర్సు ఉత్సవాలు

హజ్రత్ సయ్యద్ అబ్బాస్‌షా దర్గా

యాచారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త
యాచారం మండల కేంద్రంలోని అతి పురాతన హజ్రత్ సయ్యద్ అబ్బాస్‌షా దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే దర్గా ఉర్సు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేపట్టారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా శనివారం సందల ఊరేగింపు, కబాలి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. నేడు ఉర్సు ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు, మైనార్టీ సెల్ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కుల, మతాలు, రాజకీయాలకతీతంగా పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని క